


కథ రాద్దామని ప్రయత్నం.

అదీ శృంగార కథ రాయాలి!

మామూలుగా కథ రాయడం తేలికేనేమో అనిపిస్తుంది. కాదని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. కానీ, శృంగార కథ రాయటం మరీ కష్టంగా వుందే!

నాకు పెళ్లయి నాలుగేళ్లు కావస్తున్నా మా బాబుకి అప్పుడే రెండేళ్లు నిండిపోయినా శృంగారం అంటే ఏమిటో నేనిప్పటికీ నిర్వచించలేను.

అసలు 'శృంగారం' అనే దాన్ని గురించి నేనెప్పుడూ సీరియస్‌గా ఆలోచించనేలేదు.

కానీ శృంగారకథ రాయాలని పదిహేనురోజుల క్రితం అనుకున్నప్పుడ్నుంచీ, ఆఫీసునుంచి రాగానే కాస్త రిలాక్సయి పేపర్లు ముందేసుకుని, పెన్ను పెట్టుక్కూర్చుంటున్నాను.

ఎంత ప్రయత్నించినా ఒక్క అక్షరం కూడా నా పెన్నులోంచి జారలేదు గానీ, నిద్రయ్యేసరికి నా శ్రీమతి పక్కలోకి చేరిపోయేవాడ్ని.

ఈ పదిహేను రోజుల్నించీ నా మెదడుని తొలిచేస్తున్న ప్రశ్న అసలు శృంగారం అంటే ఏమిటి? సెక్సా? ప్రేమా? ఈ రెండూ కలగలిసిన మరోటా?

దానికి సమాధానం తెలిస్తే రాత్రికి రాత్రే కథ రాయగలిగి ఉండేవాణ్ని. పోనీ, సిగ్గు విడిచి నా భార్యని అడుగుదామంటే ఎందుకోకానీ అడగకలేక పోయాను.

మరెలా? ఎలా?

ఆఫ్టరాల్ ఓ శృంగార కథ రాయటం కోసం యిన్నిరోజులు వృధాగా గడిపెయ్యడమా? మామూలు కథలయితే కనీసం నాలుగుకథలు రాసి వుండేవాడ్ని ఈ పదిహేనురోజుల్లో.

నేనికంతువంటి కథని రాయలేనేమో?!

అలా అనుకునే సరికి నా అహం దెబ్బతింది.

నో... అలా జరక్కూడదు... నేను రాయాలి ... అంతే!

ఓ పని చేస్తే?!

ముందు మామూలు కథలాగే మొదలెడితే?

ఈ ఐడియా ఏదో బావున్నట్లుంది.

వెంటనే పెన్ను పేపరు మీద పెట్టాను.

★ ★ ★

మధ్యాహ్నం రెండు గంటలయింది.

ఆ సంగతి వాచీ చూస్తే కాని తెలీదు. ఎందుకంటే, గత నాలుగు రోజుల్నుంచీ ఎడతెరిపిలేని వర్షాల కారణంగా సూర్యుడు ఆ ప్రాంతానికి రావడానికే భయపడ్డాడు.

ఉండుండి ఈదురుగాలులు వీస్తున్నాయి.

చలిగాలి... కాదు... చల్లటి గాలి ఒంటిని చల్లపరుస్తోంది కానీ ఒంట్లో ఎక్కడో వేడి రాజుకుంటున్నట్లుగా ఉంది రాజేష్‌కి.

పాపం రాజేష్‌కి రెండు నెల్లక్రితమే పెళ్లయింది.

నెలరోజుల పాటు భార్యని వేసుకుని కోతికి కొబ్బరికాయ దొరికినట్లుగా అరకు లోయలో విహరించి అట్నుంచీ ఎక్కడా ఆగకుండా నాగార్జున సాగర్ వరకూ వచ్చేసి అక్కడ్నుంచీ బెంగుళూర్ వెళ్లి లాల్‌భాగ్, కబ్బన్‌పార్క్ కలిసిమెలిసి కలగలసి చీకటి పడకుండానే ఎవరూలేని ఏకాంతంలో ఏకమై మమేకమై......

కట్‌చేస్తే...

ఆషాఢమాసం అర్ధాంతరంగా అర్థంపర్థంలేని సాంప్రదాయపరమైన తాత్కాలిక వియోగం.

అతని ఒంట్లో మెదడులో మనసులో ఆహా రహం విరహం.

విరహానికి వేళాపాళా సమయం సందర్భం వుండవు.

దానికితోడు బయట కురుస్తున్న వర్షం రాజేష్‌ని మరింత రాజబెడ్తోంది.

లేచి వెళ్లి ఫ్లాస్కులోని టీని కప్పులోకి తర్వాత గొంతులోకి వంపుకుని సిగరెట్ వెలిగించాడు.

ప్చ్... అయినా ఏం ప్రయోజనం లేకపోయింది.

అతనికి ఆ సమయంలో ఏం కావాలో అతనికి తెలుసు.

కానీ, భార్య పుట్టింటినుంచి యిప్పుడిప్పుడే వచ్చేట్టు లేదు.

నెలరోజుల పాటు భార్యతో కలిసి గడిపిన మధురక్షణాలు మధుపాత్రల్లాంటి ఆమె పెదవులు ...' మరినెచ్చని గిలిగింతల కౌగిళ్లు పరస్పరం యిచ్చిపుచ్చుకున్న స్వర్గసుఖాలు ఎట్‌సెట్రా, ఎట్‌సెట్రా... అన్నీ వి.సి.పి.లో ఫార్వర్డ్ బటన్ నొక్కినట్లు కళ్లముందు కదిలిపోతూ అతన్ని కదిలిస్తూ కవ్విస్తూ కసెక్కించేస్తూ...

అతని పరిస్థితిని చూస్తుంటే ఆ సమయంలో 'ఆ' అవసరం తీర్చడానికెవరైనా ఫర్వాలేదనుకుంటు న్నట్లున్నాడు.

సరిగ్గా ఆ సమయంలో తలుపునెవరో తట్టారు.

ఒక్క వుదుట్న లేచి తలుపు దగ్గరకు వెళ్లి తీయబోతూంటే గుర్తొచ్చింది తన శరీరం అదుపులో లేదన్న సంగతి.

తనని తాను కంట్రోల్ చేసుకుని తలుపు తీసేసరికి ఎదురుగా... శోభ.

శరన్నవ వసంతాల పరిపూర్ణమైన శోభతో.

చూసిన మగాడ్ని గ్రీష్మతాపంతో కాల్చి బూడిద చేయగల చూపుతో... మళ్లీ అదుపు తప్పడం ప్రారంభించింది రాజేష్ తనువు.

★ ★ ★

రాసిందంతా చదివాను.

సంతృప్తికరంగా సాగినట్టనిపించింది.


తర్వాత ఏం రాయాలి?

నా చేతులు అప్రయత్నంగా పెన్నుని జారవిడిచి నా తలమీదున్న జుట్టుని పట్టుకోబోయాయి. అప్పటికే నా జుట్టులో మృదువైన వేళ్లు, నా శ్రీమతిని.

"జుట్టు పీక్కుంటే పనులవుతాయా?" అంటోంది చిరునవ్వుతో.

ఆ నవ్వు చూసేసరికి నాకెంతో ఆనందంగా అనిపిస్తుంది.

నా శ్రీమతి పెద్దంత అందగత్తేం కాదు కానీ, వున్నంతలో మొగుడ్నెలా ఆకట్టుకోవాలన్న విషయం ఆమెకి బాగా తెలుసు. ఆమె చిర్నవ్వు చూసేసరికి నా అలసట, చిరాకు, విసుగు అన్నీ ఎగిరిపోతాయి. మనసూ... ఒకోసారి వళ్లూ కూడా వుత్సాహంతో పురకలు వేస్తాయి.



రాజేష్ 'ఏం చేస్తాడిప్పుడు?

అతని శారీరక మానసిక పరిస్థితులెలా వుంటాయి?

"నాకు మాత్రం నిద్దురొస్తోంది..." అంది అందంగా ఆవులిస్తూ.

ఆ మాటకి అర్థం నాకు బాగా తెల్సు.

"నాకు రావడం లేదే" అన్నాను ఆదోలా చూస్తూ.

"వ్వాట్" ఆశ్చర్యంగా అందామె.

"రోజూ నాకన్నా ముందే తొందర పడిపోయే వారు పడుకుందుకు!"

నేనే మాట్లాడలేదు.

"అయినా ఈ మధ్య మీరు అన్యమనస్కంగా వుంటున్నారు."

ఆ మాటా నిజమే! నా దృష్టంతా కథ రాయడం మీద వుంటే అన్యమనస్కంగా వుండకేం చేస్తాను.?

మళ్లీ నేనేం మాట్లాడకపోయేసరికి నా ఎదు

ఇపుడు కూడా నాకు తెలీకుండానే నా మనసు పురకలు వేయసాగింది. నా భుజాలకి ఆమె వక్షస్థలం నా ఒంటిని కూడా పురకలు వేయిస్తోంది. అనుకోకుండానే నా పెదవులు ముందుకు చాపాను.

ఆమె మూతిని గుండ్రంగా సున్నాలా చుట్టి చటుక్కున నవ్వేసి "ఆహో అంత తొందరా?" అంది.

"ఏం!"

"ఇక్కడే... ఇప్పుడే?"

"ఎక్కడయితేనేం? ఏకాంతం ముఖ్యం..." మాట్లాడుతున్నానే కానీ, నా మెదడంతా... నే రాస్తున్న కథలోని రాజేష్... శోభల చుట్టే తిరుగుతోంది.

రుగా కుర్చీలో కూర్చుంది.

"అవునూ... శృంగారం అంటే ఏమిటి?" అడిగాను.

అలా అడుగుతానని అసలు వూహించి వుండ లేదేమో. ఖంగుతిన్నట్లుగా చూసింది. రెండు క్షణాలు తర్వాత అంది తేరుకుంటూ" తెలినట్టడుగు తారేం?"

"నిజంగా నాకు తెలీదు"

పగలబడి నవ్విందామె తెలీకుండానే నాలుగేళ్ళ మంచి సంసారం చేస్తున్నారా? నిర్ఘాంతపోయాను.

అయినా నాకు మాత్రం శృంగారం అంటే ఏమిటో ఖచ్చితంగా తెలీలేదు.

మరి కథ రాయడం ఎలా?

అంతకుముందు నే చదివిన కొన్ని సరసమైన కథలు గుర్తు చేసుకున్నాను.

అలారాస్తే అదే శృంగారకథ అనిపించింది.

రాజేష్ పాపం శోభని చూస్తూ అలాగే నిల్చుండిపోయాడు కథలో.

ఏం చేస్తే అతను కదుల్తాడక్కడ్నుంచి?

ఇక్కడేమో శ్రీమతి నన్ను కదలనని పరోక్షంగా హెచ్చరించింది.

"ఏమిటే, మళ్ళీ ఆలోచనల్లో పడిపోయారు?" అందామె నవ్వుతూనే ఎప్పుడు జారిందో పైట కొంగు.

చూడగానే నా వంట్లో... కాదు... నా మెదడులో ఏదో చిన్న మెరుపు.

"మవ్వెళ్ళ... పది నిమిషాల్లో నే వస్తాను" అని చెప్పాక ఆమె వెళ్ళిపోయింది.

"కరెక్టుగా పదినిమిషాల్లో" అంటూ.

★ ★ ★

"ఏమిటి అలాగే నిలబడిపోయారు?" అంది శోభ.

"ఏం లేదు" నసిగాడు రాజేష్.

శోభ రాజేష్ వుంటున్న యింటికి నాలుగైదు యిళ్ళ అవతల వున్న యింట్లో పేయింగ్ గెస్ట్‌గా వుంటోంది. మొన్ననే డిగ్రీ పాసయింది.

ఆ వీధి మొత్తం మీద వారపత్రికలు, నవలలు చదివే వాళ్ళెవరూ లేరు ఒక్క రాజేష్ తప్ప.

యిద్దరికీ వున్న ఆ హాబీ యిద్దరినీ పరిచయం చేసింది.

"నన్ను లోపలికి రానివ్వరా?" అంది శోభ.

"వైనాట్" అని పక్కకు తప్పుకున్నాడు "వెల్‌కం" లోపలికొచ్చి కుర్చీలో కూర్చుంది శోభ.

చినుకులకి అక్కడిక్కడ తడిసిన ఆమె బట్టల్లోంచి ఆమె అందాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉన్న రెండు కళ్ళకీ రెప్పలు వేయకుండా చూస్తున్నాడామెనే... రాజేష్.



## చూడాలే ఉంది!

బాంబే చిత్ర రంగాన్ని 'పెద్ద ప్రపంచం'గా చెబుతుంటారు కదా! మీరెలా ఫీలయ్యారు? అని అడిగితే— నాకటువంటి అనుభవం ఏమీ కలుగలేదు. కపూర్ సోదరులు నన్ను ఎంతగానో కాపాడుకున్నారు. నాకైతే ఈ 'పెద్ద ప్రపంచం' సంగతేదో చూడాలనే ఉంది— అంటోంది 'హెన్నా' హీరోయిన్ జెబా భక్తియార్.

సరైన టైమ్‌లో వచ్చింది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అనుకోకుండా తేలికే అడగటమే కష్టం సద్వినియోగం చేసుకోవాలి.

అనుకోవడం తేలికే అడగటమే కష్టం. నెమ్మదిగా మాటల్లోకి దించితే సరి! ఏమని మొదలు పెట్టాలి? గింజుకుంటున్నాడు రాజేష్.

"డిస్టర్బ్ చేసానా" అందామె.

"నో నాటెటాల్... ఒక్కడ్నీ బోర్‌కొట్టి చస్తున్నాను" నవ్వాడు రాజేష్.

"నాకూ అలాగే అనిపించి మీ దగ్గరికొచ్చాను"

"అంటే మనిద్దరం కల్సి బోర్‌ని దిగంతాల అంచుల వరకూ తరిమెయ్యాలి."

"అవును"

"అయితే ఏం చేద్దాం?"

"మీరే చెప్పండి" ఆమె చూపుల్తో ఏవేవో భావాలు.

యిలా కొంచెం అర్థవంతంగానూ కొంచెం అర్థం లేకుండానూ మాట్లాడుకున్నారు యిద్దరూ.

ఎవరు ముందు చొరవ తీసుకున్నారో తెలీదు కానీ.

కాస్సేపయాక యిద్దరూ ఒకరినొకరు బిగియార కౌగిలించుకుని హత్తుకుంటూ ఒత్తుకుంటూ అక్కడున్నది యిద్దరా, ఒక్కరా అన్నంతయిదిగా రెండుక్షణాల తర్వాత రాజేష్ తేరుకుని ఆమెనలాగే ఎత్తుకున్నట్లుగా తీసుకుని మంచం మీదకి చేర్చాడు.

పైటకొంగు పట్టునుంచి తప్పించుకున్న ఆమె వక్షాలు చెలియలికట్టను దాటే సముద్రకెరటాల్లా ఎగిరెగిరి పడుతున్నాయి. ఏ ఆచ్ఛాదనాలేని ఆమె నడుం మీద వున్న మెలిక తటిల్లున మెరిసే తటిల్లత కన్నా ఎన్నో వేలరెట్లు ఎక్కువగా తన అస్తిత్వాన్ని తెలియపరుస్తోంది.

రాజేష్ చేతులా ప్రాంతాన్ని తాకాయి ఆబగా.

ఆమె తనువంతా కదిలింది నరనరాల్లోనూ వున్న యుగయుగాల ఆర్తిగా... తన వూపిరి వెచ్చగా వుందో లేక ఆమె వూపిరి వెచ్చగా వుందో తెలీటం లేదు రాజేష్‌కి.

ఆమె సంగతి సరేసరి వూపిరి పీల్చడం మర్చిపోయి సెగలు కక్కుతోంది.

బయట హోరుగాలి జోరున వర్షం మెరుపులు ఉరుములు దూరంగా ఎక్కడో పిడుగుపడిన శబ్దం.

ఉలిక్కిపడి లేచాడు రాజేష్.

"ప్లీజ్ రాజేష్...... నన్నొదిలిపోకు......" నూతిలోంచి వస్తున్నట్లున్నాయామె మాటలు. కానీ, రాజేష్ ఆ మాటలు పట్టించుకోకుండా పిలిచాడు "శోభ".

"ఊ" మత్తుగా మూలిగిందామె.

మంచం దిగి ఆమెనే చూస్తున్నాడు రాజేష్.

"ఏమిటి రాజేష్... వెళ్ళి పోయారేం?"

"సారీ!"

"సారీనా! ఎందుకు?"

కొద్దిక్షణాలపాటు ఏం మాట్లాడకుండా, తలదించుకుని వుండిపోయాడు రాజేష్ ఏదో తప్పుచేసిన వాడిలా.

విరవిరిసిన మందారం లాంటి ఆమె సొగసు అతని తనువుని రెచ్చగొడ్తున్నా ఆలోచన్లు నిండిన అతని మనసు అతన్ని హెచ్చరిస్తోంది. తొందర పడొద్దని.

"రాజేష్" అతన్ని పట్టుకుని కుదుపుతున్న ఆమె గుండెలు అతని మీద కొద్దిగా ప్రభావాన్ని చూపించాడు.

"అలా అయిపోయావేం?" ఆమె అడుగుతోంది.

"వద్దు శోభా... తెలిసి తెలిసి ఓ కన్నెపిల్ల

"యువ్వనాన్ని కాటువేయలేను" అని తాను నిగ్రహించుకుంటూ అన్నాడు రాజేష్.

"రాజేష్" నిర్ఘాంతపోయిందామె. ఆమెకి ఆ క్షణంలో గుర్తొచ్చింది.

బలహీన క్షణంలో వయసు వేడికి లొంగి కాలు జారకూడదన్న సంగతి అంతే!

ఐదు నిమిషాల తర్వాత ఆమె వెళ్ళిపోయింది చాలా మామూలుగా.

ఆ సంఘటనకు పూర్వం అతని మీదున్న అభిమానం ఆరాధనగా మారిపోయింది.

★ ★ ★

రాసిన ప్రతికథని ముందు మా ఆవిడని చదవమని, ఆమె అభిప్రాయం విని దాన్ని బట్టి ఏమయినా చిన్నచిన్న మార్పులు చేసి పంపటం నాకలవాటు. ఆ అలవాటు ప్రకారం ఈ కథని ఆమెకిచ్చాను చదవమని.

చదువుతుంటే ఆమె కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లడం నా దృష్టిని దాటిపోలేదు. నాకెంతో ఆశ్చర్యంగా అనిపించింది. కంగారుగా కూడా అనిపించింది.

"ఏయ్... ఏమిటి?" వెంటనే అడిగాను ఆమె భుజం మీద చెయ్యివేసి.

"ఏ... ఏ... ఏం లేదు" తడబడింది కళ్ళు వత్తుకుంటూ.

"మరెందుకా కన్నీళ్ళు?"

"ఏదో గుర్తొచ్చింది"

నాకేదో అయోమయం.

నేను కథలో రాసినటువంటి సన్నివేశం ఆమెకెప్పుడయినా ఎదురయ్యిందా? కొంపదీసి... ఈమెక్కూడా పెళ్లి కాకముందు రాజేష్ లాంటి వ్యక్తి తారసపడ్డాడా? అలా అనుకుందుకు భయంగా అనిపించి భయంకాదు మనసులో ముల్లుగుచ్చుకున్నట్లనిపించి అస్తవ్యస్తంగా పరిగెడుతున్న ఆలోచనలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నాను.

అంతలో అప్రయత్నంగా గుర్తొచ్చింది.

నా పెళ్లి నాటికి నా భార్యకి ఇరవై నాలుగేళ్ళు.

"అంటే... అంటే...?!"



# రెండడుగుల పొడవున్న మత్స్యబాలుడు

ప్రపంచం నలుమూలల నుంచి ప్రతిరోజూ మనం ఏదో ఒక వింతవార్త వింటుంటాం. విచిత్ర పిల్లలు పుట్టారని, మనిషిని పోలిన చెట్లను గుర్తించారని, కుక్కలు పిల్లిపిల్లలకు తమ పాలుపట్టి పోషిస్తున్నాయని ఇలా రకరకాల వార్తలను మనం చదువుతుంటాం. కాని దాదాపు కొన్నివేల అడుగులలోతున సముద్ర గర్భంలో మత్స్యబాలుడు దొరకడం నిజంగా ఆశ్చర్యపడాల్సిన విషయం.

1962లో 'క్యూబా' లోని అమెరికన్ల తిరుగుబాటు సమయంలో అణ్వస్త్రాలను నింపుకున్న రష్యాయుద్ధ విమానమొకటి సముద్రంలో పడిపోయింది. ఆ యుద్ధ విమానం కోసం రష్యాదేశపు శాస్త్రజ్ఞులు, సైనికుల బృందాలు వెదకసాగాయి. ఆ సమయంలో యుద్ధ విమానానికి బదులు సముద్ర గర్భంలో దాదాపు రెండడుగుల పొడవున్న మత్స్య బాలుడు దొరికాడు. మత్స్యబాలుడ్ని చూశాక శాస్త్రజ్ఞులు ఇతరులు ఒకింత ఆశ్చర్యపోయి మత్స్య బాలుడిపై పరిశోధనలు చేయాలనే తలపుతో అతడ్ని చేపలను కలిగిన మానవ సరోవరంలో కొన్నాళ్ళు వుంచి ఓ నావలోకి అతన్ని ఎక్కించి అతని గురించి తెలుసుకోడానికి పరిశోధనలు ప్రారంభించారు.

ప్రఖ్యాతి చెందిన లెనిన్ విజ్ఞాన సంస్థకు చెందిన డాక్టర్ నిథన్ ఎవోగ్రెడ్ ఈ మత్స్యబాలుడిపైన పరిశోధనలు చేసిన తర్వాత ఈ బాలుడు ఇరవైయవ శతాబ్దపు విషయాలే కాకుండా రాబోయే ఎన్నో శతాబ్దాల విశేషాలను కూడా చెప్పగల భవిష్యత్ దర్శకుడన్నారు. అంతేకాకుండా ఈ పిల్లవాడు చెప్పిన విషయాలు మానవమాత్రులు వూహించను కూడా వూహించలేరని ఆయన తెలియచేసారు.

దక్షిణ అమెరికా, ఆఫ్రికాల మధ్య కొన్నివేల సంవత్సరాల క్రితం 'ఎట్లాంటిస్' అనే మహాద్వీపం వుండేదని, కాలక్రమేణ ఈ ద్వీపం సముద్రంలో మునిగిపోసాగిందని, అక్కడి ప్రజల శరీరచర్మాలు చేపల పొలుసుల మాదిరిగా మారాయని నీటిలో జీవించడానికి, శ్వాసించడానికి అనుకూలంగా వారి శరీరాలలో మొప్పలు ఉత్పన్నమయ్యాయని వివరించారు.

అంతేకాకుండా సముద్రగర్భంలో చలువరాళ్ళలోను, పగడాలలోను నిర్మింపబడ్డ అత్యద్భుతమైన విచిత్ర నగరం వుందని అక్కడ దాదాపు 6 నుంచి 7 వేల మంది మత్స్యమానవులు వున్నారని ఆ బాలుడు వివరించాడు. పేదతనమంటే వారికి తెలియదని, అనారోగ్యం వారి దరిదాపులకు కూడా రాలేదని, దుఃఖపు అనుభవం వారికి లేనేలేదని వివరించాడు. అంతేకాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో మత్స్యమానవులు 300 ఏళ్ళ వరకూ జీవించగలరని తెలిపాడు.

అంతేకాకుండా ఈ మత్స్యమానవులు తమ జీవితకాలమంతా సముద్రగర్భంలో గడిపేయరు. అప్పుడప్పుడు భూమిపైకి వచ్చి పోతుంటారు. అలా వచ్చి ఇక్కడి ప్రజలలో కలిసిపోయి మానవ ప్రపంచపు ప్రగతిని గూర్చి తమవారికి సందేశాలు పంపుతూవుంటారని మత్స్యబాలుడు తెలియచేసినట్లు డాక్టర్ ఎవోగ్రెడ్ తెలిపారు.

సుదీర్ఘ చర్చల తర్వాత సోవియట్ నౌకా కెప్టెన్ సూచనల మేరకు యుద్ధ విమానాన్ని వెదికే ప్రయత్నాలు మాని పరిశోధన బృందాలన్నీ మత్స్యబాలుడిలో స్వదేశానికి తిరిగివచ్చాయి. మత్స్య బాలుడ్ని నల్లసముద్రం దగ్గర్లోనే ఉన్న ఓ అజ్ఞాత క్షేత్రంలో వుంచి అతని శరీర నిర్మాణంపై అనేక పరీక్షలు జరిపారు. అయితే ఆ బాలుడు ఆటుపిమ్మట డాక్టర్ ఎవోగ్రెడ్, ఇతరులు అడిగిన ఏ ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి ఒప్పుకోలేదట. అంతేకాకుండా తనను తిరిగి తన స్వస్థలానికి పంపించమని తనను వెంటనే విడిచిపెట్టకపోతే ఆ దేశం భవిష్యత్తులో భయంకర నష్టాన్ని ఎదుర్కొంటుందని ఆ మత్స్యబాలుడు హెచ్చరించినట్లు డాక్టర్ ఎవోగ్రెడ్ తెలిపారు.

ఏదిఏమైనా సముద్రంలో దాదాపు 13 వేల అడుగుల లోతున దొరికిన ఈ మత్స్యబాలుడు చరిత్రపుటల్లో మాత్రమే మిగిలిన ఎట్లాంటిస్ నగరాన్ని గురించి వివరించడమే కాకుండా తాను ఆ నగర నివాసిని తెలియచేస్తూ సర్వమానవులను ఆశ్చర్యచకితుల్ని చేశాడు.

— ఎ.ఎస్.కె. చక్రవర్తి.